




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 23 మే 2025


# సాగుకు వేళాయె..!
## కానరాని, భూసార, నీటి పరీక్షలు

*నకిలీ విత్తనాలు, నకిలీ రసాయనాలు అరికట్టేది ఎన్నడు.?*




మిగతా 4లో

# అమ్మో... ఫీజులు...




- ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం
- అడ్డగోలుగా ఫీజుల వసూలు
- పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు

మిగతా 6లో

# కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం
## కేసీఆర్ చేసిన తప్పా?

: ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

- బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్
- 2 రోజులలో వరి ధాన్యం కొనకపోతే రాజీవ్‌ రహదారి దిగ్బంగం చేస్తాం



మిగతా 8లో

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి
## : జిల్లా కలెక్టర్ మను చౌదరి



మిగతా 5లో

# ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన
## జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్




మిగతా 5లో

# ఘనంగా మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని తెలిపారు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను



స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై ఎంత గానో కృషిచేశాడని కొనియాడారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3న మున్సిపల్ దుకాణముల బహిరంగ వేలం

## : దుబ్బాక మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక పురపాలక సంఘ పట్టణ ప్రజలకు వ్యాణిజ్య వ్యాపారస్తులకు దుబ్బాక మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలుపునది. దుబ్బాక పురపాలక సంఘ పరిధిలోని పోచమ్మ దేవాలయము వద్ద గల పురపాలక సంఘం దుకాణముల సముదాయములో షాప్ నం.3 నకు అదేవిదంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో గల 6 వాణిజ్య దుకాణముల సముదాయంలో షాప్ నం. 8, 10, 12 జనరల్, షాప్ నం. 9 ఎస్.సి. షాప్ నం. 11 స్వయం సహాయక గ్రూపులు, షాప్ నం. 13 ఎస్.టి. షాప్స్ లకు , అదేవిదంగా రెండు పడక గదుల గృహముల వద్ద గల 4 వాణిజ్య దుకాణముల సముదాయములో షాప్ నం. 1 వికలాంగులు, షాప్ నం. 5 జనరల్, షాప్ నం. 7 ఎస్.టి. షాప్ నం. 8 నాయిబ్రహ్మణ %ఽ% వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటిలకు ఈ నెల 08న నిర్వహించిన బహిరంగ వేళములో ఎవరు పాల్గొన నందున తిరిగి ఇట్టి షాప్ లకు బహిరంగ వేళం వేయుటకు ప్రత్యేక అధికారి ఆమోదం తెలిపినారు.
ఇట్టి షాపులకు పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగ వేళము 03 జూన్ 2025 రోజున ఉదయం: 11.00 గం. ల వేళము వేయుటకు నిర్ణయించనైనదని మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి బహిరంగ వేళము ధరఖాస్తు పారములు ఈ నెల 23.న రోజు ఉదయం: 10.00 గం. ల నుండి తేది: 02.జూన్.2025 రోజున సాయంత్రం 5.00 గం. ల వరకు స్వీకరించబడును.
వేలము నిభందనలు:-
1). ఇట్టి పోచమ్మ గుడి వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 50,000/- కమీషనర్,



పురపాలక సంఘం దుబ్బాక గారి పేరున, దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును.
అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి వద్ద మరియు రెండు పడక గదుల వద్ద గల షాప్స్ నకు బహిరంగ వేళములో పాల్గొను వ్యక్తులు, గుర్తింపు పొందిన ఏదైనా బ్యాంక్ నుండి రూ: 25,000/- కమీషనర్, పురపాలక సంఘం దుబ్బాక గారి పేరున, దారావత్తు డి.డి. రూపేణ దరఖాస్తుతో పాటు జత చేసి సమర్పించవలసి ఉండును
2).దరఖాస్తుతో పాటు 1). నివాస దృవికరణ పత్రం లేదా రేషన్ కార్డు 2). రిజర్వేషన్ షాపునకు కుల ధృవీకరణ పత్రం, వికలాంగుల సర్టిఫికేట్, స్వయం సహాయక గ్రూపుల వివరాలు జతపరచవలెను.
3). పోచమ్మ గుడి వద్ద గల షటర్ ఒక్కంటికి నెలకు రూ: 7,000/-, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద షేటర్ నకు రూ: 1500/-, రెండు పడక గదుల గృహముల వద్ద రూ: 3000/- చొప్పున వేళం ప్రారంభ ధరగా నిర్ణయించనైనది. ఇతర వివరాలు కార్యాలయపనివేళలో తెలియజేయబడునని తెలియజేశారు.

# మాడల్ స్కూల్ ఆరవ తరగతి సెలక్షన్ లిస్ట్ విడుదల

## : దుబ్బాక మండల విద్యాధికారి జె ప్రభుదాస్

దుబ్బాక మేజర్ న్యూస్: గత ఏప్రిల్ మాసంలో నిర్వహించిన మాడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల ద్వారా 6వ తరగతికి సెలెక్ట్ అయిన విద్యార్థుల వివరాలు గురువారం రోజున దుబ్బాక మండల విద్యాధికారి జె.ప్రభుదాస్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. బుచ్చిబాబు విడుదల చేశారు. 6వ తరగతి విద్యార్థులు ఈనెల 26 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు లచ్చపేట మాడల్ స్కూల్లో అడ్మిషన్ పొందగలరు. అడ్మిషన్స్ పొందేటప్పుడు రికార్డ్ షీట్ ఒరిజినల్ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోనఫైడ్ కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు రెండు ఫోటోలు ట్రాన్స్పరెంట్ కవర్ ఒకటి సంబంధిత డాక్యుమెంట్స్ ఒక సెట్ తీసుకొని ఉదయము 9 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు పాఠశాలలో అడ్మిషన్ పొందగలరని తెలిపారు.




# పెద్ద శంకరం పేట లో తిరంగా ర్యాలీ

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం ఇటివల ఉగ్రవాదం పై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన భారత త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా గురువారం నాడు ఉదయం 10 .00 గం లకు పెద్ద శంకరం పేట హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద శంకరం పేట పాత బస్టాండ్ నుండి గాంధీ చౌరస్తా వరకు మువ్వన్నెల ఝండాలతో తిరంగా ర్యాలీ ద్వారా భారత కీర్తి ని అందరితో పంచుకుందాం అనే స్పూర్తి తో భారత సైనికుల వీరత్వానికి, విజయానికి ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీ లో పాల్గొన్న నాయకులు భారతీయులు గా ముక్త కంఠం తో జేజేలు తెలుపడం మన అందరి బాధ్యత గా ఉండాలన్నారు. మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ర్యాలీ లో ఆయా పార్టీల నాయకులు.. హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు జంగం శ్రీనివాస్ కోణం విట్టల్ నారా గౌడ్ అలుగుల నత్యానారాయణ సుభాష్ గౌడ్ రాజన్ గౌడ్ గంగారెడ్డి



శ్రావణ్ కుమార్ పొగుడాల కృష్ణ ఎర్ర శ్రీహరి కందుకూరి రవీందర్ సీతా రామారావు, జైహింద్ రెడ్డి, రవి వర్మ సతీష్ గౌడ్ సర్వేశ్వర్. సంతోష్ కుమార్ కన్నయ్య గారి శివశంకర్ , మధు, , శ్రావణ్ ముదిరాజ్, బుగుడాల కృష్ణ, సర్వేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

## - కాలనీవాసుల ఆవేదన



రేగోడు మేజర్ న్యూస్: మురికి కాలువలు నిండి నెలలు గడు-స్తున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని మండల కేంద్రమైన రేగోడు లోని పోచమ్మ వీధిలో గురువారం కాలనీ వాసులు తమ ఇంటి ముందున్న మురికి కాలువలను శుభ్రం చేసుకున్నారు. మురికి కాలువలు నిండడం వలన దుర్వాసన వెదజల్లుతుందని దోమలు పెరిగి విష జ్వరాలు, వచ్చి అనారోగ్యం పాలవుతున్నామని కాలనీ వాసులతో కలిసి డాక్టర్ బసవరాజ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని సంబంధిత శాఖ పై అధికారులు స్పందించి మురికి రహిత కాలనీగా తీర్చిదిద్దాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి అరుణ్ ను వివరణ కోరగా రేగోడు పెద్ద గ్రామం అని వరుసగా అన్ని కాలనీలలో మురికి కాలువలు శుభ్రపరుచుకుంటా వస్తున్నామని, పోచమ్మ గల్లి కాలనీలో ఒకచోట మోరీ ధ్వంసమై రాళ్లు నిండడం వలన మురికి కాలువ నిండిందని త్వరితగతిన పనులు చేపట్టి మురికి కాలువ శుభ్రం చేయిస్తామని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## : తాసిల్దార్ శ్రీనివాస్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని పేట మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో సబ్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.. వీలైనంత తొందరగా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించి రైస్ మిల్లర్లకు పంపించాలన్నారు.. వర్షాలు పడుతున్నందున తొందరగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సి ఓ రవీందర్.. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు



కోహెడ మేజర్ న్యూస్ :శ్రీ భక్తాంజనేయ స్వామి జయంతి పురస్కరించుకొని లక్ష్మీపూర్ గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ అఖండ దీపారాధన నవగ్రహ పూజ పంచామృతాభిషేకం హెూమం మొదలగు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ చిగిరి కొమురయ్య,మాజీ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ మండల కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ హాజరయ్యారు వారిని భక్తాంజనేయ సేవా సంఘం సభ్యులు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. లక్ష్మీపూర్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ఈరు రాజయ్య,ఈరల్ల మల్లేశం,కనకయ్య,బిరేంద్ర,అంజయ్య,కురుమ సంఘం నాయకులు మొదలగువారు కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో పాల్గొని స్వామివారి సేవ కార్యక్రమం నిర్వహించారు.

# సంఘ సంస్కర్త భాగ్యరెడ్డికి ఘనంగా జయంతి వేడుకలు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దళిత వైతాళికులు సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, ఏఓ యాదమ్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఓ యాదమ్మ, పోలీస్ అధికారులు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళిత వైతాళికుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు. స్వాతంత్రం రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూఢ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్,



సూపరిండెంట్ ఫయాజుద్దీన్, కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ని అభినందించిన

## : తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్

**- ప్రత్యేకంగా అభినందించిన పోలీస్ కమిషనర్ అనురాధ**
**- కమాండేషన్ సర్టిఫికెట్ అందజేత**



గజ్వేల్, మేజర్ న్యూస్ : అత్యాచారం, హత్య, పోక్సో కేసులో నేరస్తునికి ఉరిశిక్ష పడిన కేసులో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డిని అభినందించి కమాండేషన్ సర్టిఫికెట్ ను డిజిపి కార్యాలయంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ అందజేశారు.విషయం తెలుసుకున్న పోలీస్ కమీషనర్ అనురాధ గజ్వేల్ ఏసిపి నీ ప్రత్యేకంగా అభినందించారు.పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గఫర్ అలీ తండ్రి రజాక్ మియా, వయస్సు 56 సంవత్సరాలు, రాష్ట్రం బీహార్ కు చెందిన నేరస్థుడు అదిత్రీ కన్స్ట్రక్షన్ లో కూలి పని చేస్తున్న శంకర్ మనమరాలు ఐదు సంవత్సరాల పాపను నేరస్తుడు అత్యాచారం చేసి హత్య చేసినాడు అని ఫిర్యాదు ఇవ్వగా బీడీఎల్ బానూర్ పోలీసులు కేసు నమోదు చేయగా అప్పటి పటాన్ చెరువు డి.ఎస్.పి బాధ్యతలు నిర్వహించిన పురుషోత్తం రెడ్డి కేసు పరిశోధన ప్రారంభించి పరిశోధనలో భాగంగా నేరస్తుని అరెస్టు చేసి కేసులో కీలక ఆధారాలు సేకరించి ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది.సంగారెడ్డి సెషన్స్ కోర్టులో విచారణ కొనసాగింది నేరస్తుని పై నేరము రుజువై నందున నేరస్తునికి మరణశిక్ష విధించడం జరిగింది. ఇట్టి కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన అప్పటి పటాన్ చెరువు డిఎస్పి గా బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం గజ్వేల్ ఏసిపి గా ఉన్న పురుషోత్తం రెడ్డి, పారదర్శకంగా నూతన సాంకేతికతను ఉపయోగించి కేసు ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునికి మరణశిక్ష పడే విధంగా కేసు పరిశోధన చేసినందుకు ఆయనకు ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

# రైతులను రోడ్డు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - జీలుగ విత్తనాల కోసం రోడ్డెక్కిన రైతన్నలు : మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట , మేజర్ న్యూస్ : రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. తొగుట లో జీలుగ విత్తనాల కోసం రైతులు గురువారం రోజున రైతు వేదిక వద్ద రోడ్డుపై రాస్తారోకో చేశారు. రైతులకు మద్దతుగా ఆయన ఆందోళనలో పాల్గొని మాట్లాడారు. రోహిణి కార్తె వొస్తున్నా సకాలంలో జీలుగ, జనుము విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మండలానికి 200 బస్తాలు వొస్తే రైతులకు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు.. ముందస్తు సమాచారం లేకుండా విత్తనాలు పంపిణీ చేస్తున్నారని, చివరి గ్రామాల రైతులకు అందడం లేవన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రూ: 1100 వొచ్చే పచ్చి రొట్ట విత్తనాలను నేడు రూ: 2200 వరకు పెంచడం రైతులపై భారం మోపడమే అవుతుందన్నారు.. రైతు భరోసా, రుణమాఫీ అందించడంలో, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.. ఎరువులు, విత్తనాల కోసమే కాదు చివరకు జీలుగ, జనుము విత్తనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.. రైతులు ఆందోళన చేస్తుండటంతో మండల వ్యవసాయాధికారి మోహన్ అక్కడికి రైతులను సముదాయించే ప్రయత్నం చేయగా రైతులు ఆయనను నిలదీశారు.. రైతులకు సరిపడే విత్తనాలు ఎందుకు అందిస్తాలేరని ప్రశ్నించారు.. రెండు రోజుల్లో అందరికి విత్తనాలు అందిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# లద్నూర్ లో దేవతామూర్తుల ప్రతిష్టాపనోత్సవాలు ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని లద్నూర్ వీరభద్ర స్వామి ఆలయంలో కాలభైరవ శ్రీ ఆంజనేయ ధ్వజస్తంభ ప్రతిష్టాపనోత్సవాలు గురువారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు దోస కంటి రాజేష్ శర్మ ,వంశీకృష్ణ శర్మ, సాయి చరణ్, ల వైదిక నిర్వహణలో ఉదయం గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనము, గోపూజ, పంచగవ్య ప్రాసన, మంట పారాధన, ఆవాహిత దేవత పూజలు, అగ్ని ప్రతిష్ఠ ఆవాహిత దేవత హవనములు, సాయంత్రం జలాధివాసం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాగ్గిల్లాపూర్ లో కాళీమాత ఆశ్రమ

## వార్షికోత్సవాలు ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల కాళీమాత ఆశ్రమ 39 వ వార్షికోత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం కాళీమాత అమ్మవారికి అభిషేకం, శివాలయంలో లింగాభిషేకం, రుద్ర చండీ హోమం తో పాటు అమ్మవారి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుంకుమార్చన తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆశ్రమ నిర్వాహకులు న్యాయవాది గుర్రం నారాయణ కోరారు.

# ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

రేగోడు మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం గురువారం రేగోడు మండల పరిషత్



కార్యాలయం వద్ద ముగ్గురు లబ్ధిదారులకు రూ: ఒక లక్ష 57 వెయ్యిల500ల చెక్కులను పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు పీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గురువారం ఉదయం కొల్చారం గ్రామంలోని హనుమాన్ ఆలయాల రెండు చోట్ల హనుమాన్ విగ్రహానికి సింధూర లేపనం అలంకరించి పూలతో పండ్లతో హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు పూజ కార్యక్రమంలో జులకంటి సంగమేశ్వర్ దంపతులు మరియు తిమ్మన్న గారి సాకేత్ కుటుంబ సభ్యుల చేత కొల్చారం గ్రామ పురోహితుడు కోలచల కృష్ణ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జులకంటి సంగమేశ్వర్ దంపతులు తిమ్మన్న గారి సాకేత్ కుటుంబ సభ్యులు ఆదుగొండ అశోక్ చెన్నయ్య వర్కల చంద్రశేఖర్ గంగసాని రాజిరెడ్డి విశ్రాంతి ఉపాధ్యాయులు వీరయ్య ఆంజనేయులు సంజీవులు జయంతి హేమలత మంజుల వనిత హనుమాన్ భక్త బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రామ పాలన అధికారుల పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మానుచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ గ్రామ పాలన అధికారుల పరీక్ష నిర్వహణ కమిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25. న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామ పాలన అధికారుల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొత్తం 142 మంది అభ్యర్థుల పరీక్ష రాయనున్నారని ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతుల కల్పనతో పాటు పరీక్ష రోజు విద్యుత్ కు అంతరాయం కలవకుండా చూడాలని, సమయానికి అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను నడపాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అత్యవసర మందులను మరియు ఓఆర్ఎస్ ద్రావణంను అందుబాటులో ఉంచాలని అన్నారు. గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్ష నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్ష రాసే అభ్యర్థులను ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు , ముందస్తు గా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అభ్యర్థులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఎసిపి



రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ శ్రీనాథ్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు వేళాయె..!

# కానరాని, భూసార, నీటి పరీక్షలు

## నకిలీ విత్తనాలు, నకిలీ రసాయనాలు అరికట్టేది ఎన్నడు.?



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఖరీఫ్లో రైతులు పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. రైతులు దుక్కులను లోతుగా, సారవంతంగా ట్రాక్టర్లు, యంత్రాలతో దున్ని సిద్ధం చేసి ఉంచారు. జున్ మాసంలో ఋతుపవనాలు రాకతో, తొలకరి జల్లు వర్షం కురుస్తుంటుంది. దీనితో పుడమితల్లి పులకరిస్తుంది. ప్రకృతి అందానికి సొగసులు దిద్దడం ప్రారంభమవుతుంది. కొన్నిసార్లు అధిక, సాధారణ వర్షపాతం నమోదు అవుతుంది. రైతు ప్రకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని దీటుగా వ్యవసాయ పనులు ప్రారంభిస్తాడు. సాధారణంగా రైతులు పంటలను జూన్ మాసంలో మిరుగు నుండి కొత్త పంటలు ప్రారంభిస్తారు. వర్షాకాలంలో వరి, పసుపు, సోయాబిన్, మొక్కజొన్న, మొక్కజొన్నలో అంతర పంటగా పసుపును సాగు చేస్తారు. కూరగాయలు పప్పు దినుసులు కూడా సాగు చేస్తారు. కానీ రైతులు ఈ పంటలను పండించడానికి సిద్ధమవుతున్న తరుణంలో వీరికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం అందలేదని రైతుల అభిప్రాయపడుతున్నారు.



ఖరీఫ్ లో రైతులు వంటల సాగుకు సిద్ధమవుతున్నారు. రైతులు దుక్కిలను లోతుగా మరియు సారవంతంగా ట్రాక్టర్ల యంత్రాలతో దున్ని సిద్ధం చేసి ఉంచారు. జున్ మాసంలో ఋతుపవనాలు రాకతో, తొలకరి జల్లు వర్షం కురుస్తుంటుంది. దీనితో పుడమితల్లి పులకరిస్తుంది. పకృతి అందానికి సొగసులు దిద్దడం ప్రారంభమవుతుంది. కొన్నిసార్లు అధిక మరియు సాధారణ వర్షపాతం నమోదు అవు తుంది. రైతు పకృతి ఒడిదుడుకులను ఎదుర్కొని దీటుగా వ్యవసాయ పనులు ప్రారంభిస్తాడు. సాధారణంగా రైతులు పంటలను జున్ మాసంలో మిరుగు నుండి కొత్త పంటలు ప్రారంభిస్తారు.

వర్షాకాలంలో వరి, పసుపు సోయా బిన్, మొక్కజొన్న, మొక్కజొన్నలో అంతర పంటగా పసుపును సాగు చేస్తారు. మరియు కూరగాయలు పప్పు దినుసుల కూడా సాగు చేస్తారు. కానీ రైతులు ఈ యొక్క పంటల్లో పండించడానికి సిద్ధమవుతున్న తరుణంలో వీరికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానము అందలేదని రైతుల అభిప్రాయపడుతున్నారు. రైతుల పంట భూముల నుండి మట్టిని మరియు నీటినీ ఫలితాలను రైతుల వద్దకు చేరవేసేవారు.

కానీ ప్రస్తుతం సీజన్లో ఉసేలేదు. నకిలీ విత్తనాలు మరియు బెడదతో రైతుల యొక్క కాయ కష్టం ఫలితం కానరాకుండా పో పేరుతో కంపెనీలు పుట్టగొడుగు లాగా పుట్టుకొచ్చి, రైతులను ప్రైవేటు కంపెనీలు రైతులతో సాధ సీదగా తెల్లని పేపరుపై ఒప్పంద పత్రాలపై నష్టపరిహారము మరియు వంట ధరలు, పంట దిగుబడి పై రైతులతో ఒప్పందం. చేసుకుని తిరిగి సకాలంలో పంట రాకపోతే నష్టపరిహారం భరిస్తామని ఒప్పందం కుదుర్చుకొన చివరికి చేతులెత్తేసిన ఘటనలు గత సంవత్సరం చాలా ఉన్నాయి. వీటిని నియంత్రించవలసిన బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఎంతైనా ఉంది. అలాగే రైతులకు సకాలంలో కావలసిన రసాయన మందులు, ఎరువులు, అందించవలసిన బాధ్యత వ్యవసాయ అధికారులపైనే ఉంది. ముఖ్యంగా పంటలపై వచ్చే తెగులు నివారణకై వాడే రసాయన మందులు ఏది నిజమైనది. ఏది డూప్లికేట నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి మందుల షాపుల్లో రిజిస్టర్ మరియు ఫైల్లను తనిఖీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం నియంత్రించినటువంటి రసాయన మందులు మరియు కల్తీ ఎరువులు విత్తనాలు అరికట్టడం కొరకై అనునిత్యం మందుల షాపులను తనిఖీ చయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సేకరించి భూసార పరీక్షలు మరియు నీటి పరీక్షలు ఏప్రిల్, మే మాసంలో చేసినచో భూమిలో ఎటువంటి అమ్లత్వం, క్షరత్వం, లవనాలు ఏస్థాయిలో ఉన్నదో తెలుసుకొని ఆయొక్క ప్రాంతానికి తగ్గ రసాయన మందులు, పంటలను వేసుకోవడానికి అనుకూలంగా ఉండేది. దీనితో రసాయ నల వాడకం, సమయం ఆదా అవుతుండేది. పెట్టుబడి ఖర్చులు కూడా తక్కువ అవుతుండేది. గతంలో రైతుల వద్దకే వచ్చి మట్టివి మరియు నీటిని సేకరించి వాటిని పరీక్షించి ఆయొక్క వ్యవసాయ అధికారులు అనిత్యం క్షేత్రస్థాయిలో రైతుల ద్దకు వెళ్లి పంటలకు ఆశించినవీడపీడలను పరిశీలించి రైతులకు కావాల్సిన, సూచనలు సలహాలు వ్యవసాయ అధికారుల బాధ్యత. అలాగే, నకిలీ విత్తనాలు మరియు ఎరువులు అమ్మే వ్యక్తిలలను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోధు చేయాలనీ కర్షక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

### -ఏఎస్ఐ శంకర్ రావు



బెజ్జంకి,మేజర్ న్యూస్: రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.సిపీ.ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పలు విత్తన,ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి సంతోష్ తో కలసి గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులను పరిశీలించి,స్టాక్ వివరాలను ఆరా తీశారు. దుకాణదారులు



నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏఎస్ఐ శంకర్ రావు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ ద్వారా అనేక ఆన్ లైన్ మోసాలు జరుగుతున్నాయని,సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాపూర్ లో అక్రమ నిర్మాణాలు

*- జిల్లా పంచాయతీ అధికారులకు తెలిసిన చర్యలు శూన్యం*

*- కనీసం నోటీసులు కూడా ఇవ్వని గ్రామపంచాయతీ అధికారులు*

*- వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలు*



కొండాపూర్ మెజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వందల సంఖ్యలో భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయి. పంచాయతీ అనుమతుల ప్రకారం గ్రౌండ్ ప్లేస్ టు(G+2) అంతస్తుల వరకే అనుమతులు ఉంటాయి.. అంతకుమించి నిర్మాణాలు కొనసాగితే H M D A అనుమతులు తీసుకొని నిర్మాణాలు కొనసాగించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు ఇదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదు. గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చిన నోటీసులు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం వెనక అంతర్యం ఏమిటో వారికే తెలియాలి జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న మల్కాపూర్ గ్రామపంచాయతీ శివారులోని అక్రమ నిర్మాణాలను జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వర్షం మాటున విష వ్యర్థాలు విడుదల

**:పి సి బి అధికారులకు సమాచారం అందించిన గ్రామస్తులు**

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పరిశ్రమలు పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేశారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్థాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విష్ణు కెమికల్ పరిశ్రమ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో రసాయన వ్యర్థా జలాలను విడుదల చేయడంపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమలపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.

గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపైన జిల్లా, మండల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు దరఖాస్తు చేసుకున్న వారి మార్గదర్శకాలు ప్రకారం అప్లికేషన్ వెరిఫై ప్రక్రియ



వేగంగా పూర్తిచేయాలన్నారు. పైలెట్ గ్రామాల్లో నిర్మాణం రూఫ్ లెవెల్ ఫోటో లను ఇంజనీర్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి లు ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తే ప్రభుత్వం వారి ఖాతాలో డబ్బులు జమచేస్తుందన్నారు. పిఎం యాప్ లో కూడా నిర్మాణ దశలను అప్లోడ్ చెయ్యాలన్నారు.ప్రతి మండలం లో మెడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ప్రజాప్రతినిధుల సమక్షం లో ప్రారంభించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు 400- 600 ఎస్ ఎఫ్ టిలో నిర్మించిన వాటికి మాత్రమే అర్హత కలిగినవని ఎక్కువ ఎస్ఎఫ్టి ఉంటే అనర్హులని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు మరుగుదోడ్ల కోసం ఎస్బిఎం అప్ లో వారి జాబ్ కార్డ్ వివరాలు అప్లోడ్ చేస్తే శాంక్షన్ ఇస్తానని ఇదివరకు ఈ స్కీమ్ లో మరుగుదొడ్లు తీసుకున్న వారు అనర్హులని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పేరు వచ్చి కూడా నిర్మాణం చేపట్టని వారితో మాట్లాడి అవసరం లేకపోతే లిస్ట్ నుండి పేరు తొలగించి వేరే లబ్ధిదారునికి ఇవ్వాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పతకం లో వెరిఫై ప్రక్రియలో బ్యాంక్ అధికారులు వేగం



పెంచాలని తెలిపారు. ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మండల స్థాయి కమిటీ నీ సంప్రదించి జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ను దృష్టిలో పెట్టుకుని ఆయా యూనిట్లకి అసలైన లబ్ధిదారులకు మాత్రమే అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారుడు ఎంచుకున్న యూనిట్ కి అర్హుడా, క్రితం వివరాలు, బ్యాంక్ లావాదేవీలు అన్ని వెరిఫై చెయ్యాలని సూచించారు.

అనంతరం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో కూలిల సంఖ్యను పెంచాలని ఉపాధి హామీ పతకంలో కొత్త పనులు గుర్తించాలని వాటర్ హార్వెస్టింగ్ స్రైంత్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం స్థలాన్వేషణ చేయాలని తెలిపారు.



ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పిడి హౌసింగ్ దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామ పరిధిలో గల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించబడుతున్న టీచర్ల వృత్యంతర శిక్షణ భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ గురువారం రోజున సందర్శించారు.





ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అయితే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టం అవుతుందని సూచించారు. శిక్షణ పొందుతూ, చక్కని ప్రణాళికతో బోధిస్తూ, శిక్షణానంతరం వాళ్ళల్లో వచ్చిన మార్పుని, మరియు ఎలాంటి ప్రాక్టీసెస్ చేస్తున్నారు అన్న అంశాన్ని ,ఇంపాక్ట్ స్టడీ లాగ నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైనటువంటి శిక్షణను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## - రైతుల బాధలు వర్ణనాతీతం

## : రాష్ట్ర బీసీ సంఘం నాయకులు సిరిగిరి కృష్ణమూర్తి



కొండాపూర్ మేజర్ న్యూస్:- అకాల వర్షానికి అన్నదాతలు పండించిన వడ్లు. మక్కలు. జొన్నలు. కల్లాలలో తడిసి ముద్దయినాయి. భారీ వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద కల్లాలలో ఆరబోసిన దాన్యం తడిసిపోయి. నీళ్లల్లో కొట్టుకుపోయాయి. రైతులు కష్టపడి పండించిన పంట అమ్మకానికి వచ్చే సమయానికి వర్షం పడడంతో రైతుల బాధలు వర్ణనాతీతం. అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు సిరిగిరి కృష్ణమూర్తి కోరారు. ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి రైతులు పండించిన వరి మొక్కజొన్న జొన్నలు తడిసిపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధర ఉన్న రేటుకి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావలసిన వసతులన్నీ కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏ ఒక్క రైతుకు కూడా నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

*- రైతులు ఆందోళన చెందవద్దు*

*- చిన్న శంకరంపేట తహాశీల్దార్ మన్నన్ బరోసా*



చిన్నశంకంపేట: మేజర్ న్యూస్ : చిన్న శంకరంపేట మండలంలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వడ్ల కొనుగోలు కేంద్రంల లోని ధాన్యం తడిసి ముద్దయింది.ఈ నేపథ్యం లో తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ మండల పరిధి లోని అంబాజీపేట, ఎస్ కొండాపూర్, టీ మాందాపూర్ గ్రామాలలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు.

# ఘనంగాఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో గురువారం రెండవ హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని పెరుమాండ్ల హనుమాన్ ఆలయంలో జీడి చిన్న అంజాగౌడ్ దంపతుల ఆధ్వర్యంలోస్వామివారికి చందనాభిషేక కార్యక్రమాలతో పాటు దూపా దీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలందరిపై ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని మండల ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబజార్ ప్రశాంత్ గౌడ్,జీడి అజయ్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నాయిని లక్ష్మణ్, జీడి చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతి వేడుకలు...**

నిజాంపేట మండల కేంద్రంలో గురువారం రెండవ హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని పెరుమాండ్ల హనుమాన్ ఆలయంలో జీడి చిన్న అంజాగౌడ్ దంపతుల ఆధ్వర్యంలోస్వామివారికి చందనాభిషేక కార్యక్రమాలతో పాటు దూపా దీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలందరిపై ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని మండల ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబజార్ ప్రశాంత్ గౌడ్,జీడి అజయ్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నాయిని లక్ష్మణ్, జీడి చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి

**- శిక్షణా తరగతులను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్**



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవరోజు ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధకిషన్ హాజరై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే కృత నిత్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నామని.విద్యార్థుల్లో కనీస సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు.ఉన్నత ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి,
ప్రైమరీ ఉపాధ్యాయులు మోహన్, వెంకటేష్,శ్రీకాంత్, మహేశ్వర్, పరశు రాములు రాజు, ప్రవీణ్, స్వప్న,రాజశేఖర్,సాగరిక, సిఆర్పి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల పక్షాన సీపీఐ రాజీలేని పోరాటం

## – హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్




చేర్యాల , మేజర్ న్యూస్ : శ్రమజీవుల పక్షాన నిలబడి సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని కోరారు.గురువారం రోజున మండలంలోని రాంపూర్ గ్రామ శాఖ సీపీఐ 2వ మహాసభకు బండారి సిద్దయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సభకు అందె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం వల్ల కార్మికులకు భద్రత కరువైందన్నారు. కష్టాన్ని నమ్ముకుని ప్రజా పంపిణీ వ్యవస్థను ముందుకు తీసుకుపోవడంతో హమాలీ కార్మికుడే కీలకమని అన్నారు. కార్మికులకు సంక్షే మ బోర్డు ఏర్పాటు కోసం ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందన్నారు. శ్రమజీవులకు ఏ కష్టం వచ్చినా కష్ట జీవుల కమ్యూనిస్టు పార్టీగా సీపీఐ నాటి నుండి నేటి వరకు అండగా నిలబడుతూ 100సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ సీపీఐ అని అన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. గ్రామంలో ఉన్న బీటీ రోడ్డు ధ్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురైన అనేక సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆకునూర్ నుండి రాంపూర్, నర్సాయపల్లి వయా చేర్యాల వరకు డబుల్ బీటీ రోడ్డు మంజూరు చేయాలన్నారు. రాంపూర్ నుంచి కొత్త దొమ్మాట క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి ఉదయం సాయంత్రం పూట బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు.

# బోధనలో ఆధునిక సాంకేతిక అందిపుచ్చుకోవాలి : డీఈఓ శ్రీనివాసరెడ్డి




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : బోధనలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని గురువారం సాయంత్రం సందర్శించారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించి బలోపేతం చేయాలన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈవిద్యా సంవత్సరాన్ని బలోపేతం చేయడం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు.అలాగే సమాజంలో అందరూ చదువుకునే విధంగా ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.చదవడం అందరి బాధ్యతగా గుర్తించాలని తెలిపారు కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య,డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ లు సత్య కృష్ణ,అశోక్ రాంప్రసాద్, రామచంద్రం, వెంకటరమణ,శ్రీనివాస్ పలు పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారు.

# సిద్ధిపేట నూతన ఏసిపి గా రవీందర్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట నూతన ఏసీపీగా గురువారం రోజున రవీందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రజాప్రతినిధులు శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు.

# అమ్మో... ఫీజులు

**– ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం – అడ్డగోలుగా ఫీజుల వసూలు**

**– పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం – విద్యాహక్కు చట్టానికి తూట్లు – లబోదిబోమంటున్న తల్లిదండ్రులు – ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు**

*ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు లేవని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తే వారు ఫీజుల రూపంలో వేలాది రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కేవలం ఫీజులే కాకుండా పుస్తకాలు కూడా తమ వద్దే కొనాలని చెబుతూ అధిక ధరలకు అమ్ముతున్నారు. కనీసం విద్యాహక్కు చట్టం ఎక్కడా అమలు కావడం లేదు. దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.*




ములుగు మేజర్ న్యూస్ :సిద్దిపేట జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతోంది. యాజమాన్యాలు వ్యాపార ధోరణితో వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతుంది. కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఫీజులకు తోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, బస్సు ఫీజులంటూ భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో చాలామంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారు. ఫీజులతో పాటు పుస్తకాల రేట్ల పెంపు గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి.సైనిక్ స్కూల్ ,గోల్డ్ స్టోన్ స్కూల్ లు అయితే నర్సరీకి 60,000 రూపాయలు 6వ తరగతి కి 1,00,000 రూపాయలు వరకు వసూలు చేస్తున్నాయి . దీనికితోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 20 శాతం పెరగడం తల్లిదండ్రులకు అదనపు భారంగా మారింది. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో విద్యాశాఖ అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వసతుల పేరిట.. పుట్టగొడుగుల్లా కొత్తగా పాఠశాలలు పుట్టుకు వచ్చాయి. కొందరు అర్హతలేకున్నా విద్యా సంస్థలను నడుపుతూ.. నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితిలో ఫీజులను చెల్లిస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకి పాల్పడుతున్నాయి. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల ఫీజులే రూ. 50వేల పైనే ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు నోట్ పుస్తకాలు, డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు. పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, డ్రెస్‌లను విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. హోల్‌సేల్ రేట్లకు (ఎమ్మార్పీపై 30శాతం తగ్గింపుతో) టెక్స్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలను కొనుగోలు చేస్తున్న పాఠశాలలు వాటిని ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు. గత విద్యా సంవత్సరం ఒక్కో తరగతికి రూ. 3వేల నుంచి రూ.4 వేలు ఉన్న పుస్తకాల ధరలు ఈ విద్యా సంవత్సరం రూ. 6 వేల నుంచి రూ.7 వేల వరకు పెరిగాయి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. నోటీసు బోర్డులపై పాఠశాల ఫీజు తో పాటు పరీక్ష ఫీజును ప్రదర్శించాల్సి ఉన్నా అది అమలు కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలలు అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**విద్యాహక్కు చట్టం.. ఏం చెబుతోంది?**

పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం డొనేషన్లు, ఇతర ఫీజులు వసూలు చేయడం, పిల్లలు లేదా వారి తల్లిదండ్రులను ఇంటర్వ్యూ చేయడం నిబంధనలకు విరుద్ధం. ప్రాథమిక విద్య పూర్తయ్యేంత వరకు ఏ విద్యార్థినీ వెనక్కి పంపడం, తొలగించడం, బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణులు అవ్వాలనడం కుదరదు. ప్రతి పాఠశాల ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టాలి. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రతి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలి.

విద్యాసంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈ–టెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జీవో 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి.

**ఫీజులు ఎక్కువ.. వసతులు తక్కువ..**

ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేచించిన ఫీజుల కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 మంది నుంచి 50మంది వరకు విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు కొన్ని పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులుంటే.. మరుగుదొడ్లు, మూత్రశాలలు తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : సుశీందరావు, జిల్లా విద్యాధికారి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందుబాటులో ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఫీజుల గురించి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే ఫిర్యాదు చేయండి. ప్రైవేట్ స్కూల్స్ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. ఫీజులు నియంత్రించాలి :

**గోల్డ్ స్టోన్ ,సైనిక్ స్కూల్ లో అధిక ఫీజులు వసూలు**

గోల్డ్ స్టోన్ హై స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు . నర్సరీ పిల్లలకు 60 వేల రూపాయలు తీసుకుని వారికి ఏమి నేర్పిస్తారని అడుగుతున్నారు . మాటలు కూడా సరిగా రాని వారికి ఇన్ని ఫీజులు వసూలు చేయడమేంటని అంటున్నారు . ఈ స్కూల్ లో 10 వ తరగతి చదివే వారికి మేడ్చల్ లో ఉన్న హైటెక్ హై స్కూల్ లో అడ్మిషన్లు ఇచ్చారు . అయితే వారు చదివేది గోల్డ్ స్టోన్ స్కూల్ లో పరీక్షలు రాసేది మాత్రం హైటెక్ స్కూల్ లో . అయితే వారికి మాత్రం ఇక్కడ సుమారు 1,30,000 రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు .వారికి బస్ ఫీజులు కూడా అధికంగానే తీసుకుంటున్నట్లు సమాచారం . ఈ స్కూల్ లో టీచర్ల పరిస్థితి ఇంటర్ డిగ్రీ చదివిన వారిని తీసుకుంటున్నారు . టీచర్లు ఇక్కడ బొదించడానికి ఇష్టపడటం లేదని సమాచారం. ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో అడ్మినిస్ట్రేషన్ మారడం కూడా ఇక్కడ ఏమి జరుగుతుందని అంచనా వేయొచ్చు . బిఈడి ,బిఏడి చదువుకున్న వారు ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు . వారిని చూపించి కొత్త అడ్మిషన్లు దండుకుంటున్నారు .ఏది ఏమైనా ఫీజులు తగ్గించి విద్యను అందించాలని కోరుకుంటున్నాను . గోల్డ్ స్టోన్ స్కూల్ ధారిలోనే వేరిటాస్ సైనిక్ స్కూల్ ఉండటం గమనార్హం . ఈ స్కూల్ లో ఆటలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనేది ఇక్కడ విద్యార్థులు చెప్పిన మాట . అయిన కూడా ఆటలతో పాటు విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనేది పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు . అయితే ఈ స్కూళ్లను విద్యాధికారులు తనికి చేయాలని కోరుకుంటున్నారు .

ఎర్రోల్ల మల్లేశ్ సిఐటియూ ములుగు , ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివించాలంటేనే భయమేస్తుంది. ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, బస్సు ఫీజు ఇతర వస్తువులపై అధిక రేట్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతీ సంవత్సరం ఫీజులను భారీగా పెంచేస్తుండటంతో తలకు మించిన భారంగా మారుతుంది.

**ములుగు మండలం లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు**

**గీతాంజలి హై స్కూల్ ములుగు, స్వామి వివేకానంద విద్యాలయ ములుగు, శ్రీ ప్రద గ్రామర్ స్కూల్ వంటిమామిడి వేరిటాస్ సైనిక్ స్కూల్ లక్ష్మక్క పల్లి , గోల్డ్ స్టోన్ హై స్కూల్ తునికి బొల్లారం, రెయిన్ బో యూపిఎస్ స్కూల్ కొక్కొండ ఎస్ హిల్ హై స్కూల్ కొత్తూర్**

# ఘనంగా శివాలయ ఆలయంలో ఆంజనేయ స్వామి జయంతి

## : తాజా మాజీ సర్పంచ్ నత్తి లావణ్య నత్తి మల్లేష్, ఎంపీటీసీ దంపతులు ప్రత్యేక పూజలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : విశ్వాసు నామ సంవత్సర వైశాఖ బహుళ దశమి పూర్వ భద్ర నక్షత్రన్ని పురస్కరించుకుని కాళ్లకల్ పట్టణంలో శివాలయ ప్రాంగణంలో గల ఆంజనేయ స్వామి, ఆంజనేయ స్వామి వారి జయంతిని పురస్కరించుకుని వేద పండితులు జక్కలవాడికి భాను ప్రకాష్ శర్మ, మారుతి ప్రసాద శర్మ,బాలకృష్ణ శర్మ ఉదయం నుంచి ప్రత్యేక పూజల్లో భాగంగా సుందర ఖండ పారాయణ పూర్వక, పంచ అమృత అభిషేకాలు,అర్చనలు,అష్టోత్తరాలు, స్వామి వారికి వివిధ రకాల పండ్లు,ఫలాలు,పుష్పాలతో అలంకరానా చేయడం జరిగింది. దాతలు నేతికుంట.వీరేష్, శ్రీనివాస్ గౌడ్, ఎర్ర వెంకటేష్ , సహకారంతో ఆలయానికి పూలతో అలంకరించడం మరియు అన్నప్రసాద వితరణ చేయడం నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ దంపతులు నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్,మాజీ సర్పంచులు అనంత రెడ్డి, కమ్మరి వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు వి. మల్లారెడ్డి .ప్రభాకర్ గౌడ్ జే.ప్రభాకర్ గౌడ్ . పి. చంద్రయ్య. ఆర్.దుర్గేష్, ముత్యం ప్రభాకర్,బీజేపీ సీనియర్ నాయకులు పురం మహేష్, శేఖర్ గౌడ్, ఎర్ర కృష్ణ, ఈరక్క గోపాల్ కరాటే మల్లేష్ ,నత్తి బాలరాజ్ .నత్తి బాబు,వుట్ల శ్రీశైలం రాజు , సోమేష్ గౌడ్,ఏర్కలి వెంకటేష్, వీరబోయిన లక్ష్మి నర్సయ్య వాసు వర్మ, ఎస్ భాస్కర్, మద్దూరి మల్లేష్ గౌడ్, భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాదం నిర్వహించారు.

# ప్రభుత్వ బడులు బాగు చెయకపోతే పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం

## : రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారు ఆర్.వెంకట్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ బడులను బాగుచేయకపోతె పేదలు,దళిత బహుజనులకు విద్య దూరమయ్యే ప్రమాదం పొంచి వున్నదని రాష్ట్ర విద్యా కమిషన్ సలహదారులు,యంవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో గురువారంనాడు భారత రాజ్యాంగం హక్కులు,చట్టాలు,సామాజిక,ఆర్థిక రాజకీయ పరిస్థితులు నాయకత్వ లక్షణాల పై శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యా హక్కులు అమలు పరిస్థితి సవాళ్ళు పరిష్కారాలు అనే అంశం పై రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్.వెంకట్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటున్న ప్రభుత్వానికి మా భర్తలు తాగె మద్యం ద్వారా వచ్చె ఆదాయం తో ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని మహిళలు సూచిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి ప్రభుత్వానికి విద్యా కమిషన్ ద్వారా సూచించామని తెలిపారు. ప్రవేట్ పాఠశాలకుదీటుగా ప్రతి మండలం నాలుగు ఆధునిక పాఠశాలలను నిర్మించాలని,ప్రభుత్వ బడులకు వెళ్ళే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని,ప్రవేట్ పాఠశాల ఫిజుల దొపిడిని అరికట్టాలని కొరమని చెప్పారు.ప్రభుత్వ విద్య పరిరక్షణకు ప్రభుత్వం చట్టబద్ధ బాధ్యత చెపట్టాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చెయాలని,ప్రవెట్ పాఠశాలలో 25 శాతం రిజర్వేషన్ లను కల్పించాలన్నారు.రాజకీయ నాయకుల,డబ్బులు వున్న వారి ధనవంతుల,పేదల పిల్లలకు సమాన విద్య ను అందించాలన్నారు.ప్రభుత్వ, ప్రవెట్ పాఠశాలలో చదువుతున్న 50 శాతం పిల్లలకు బడికి పొయిన చదువు రావడం లేదన్నారు 1960 సంవత్సరం నాటికి అందరికి విద్యను అందించాలి డాక్టర్ అంబేద్కర్ చెప్పాడని గుర్తు చేశారు.ప్రభుత్వ విద్య రక్షణకు విద్య యుద్ధం ఉద్యమం చేపట్టాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ నాయకత్వ లక్షణాల పై మాట్లాడుతూ బుద్దుడు పూలే అంబేద్కర్ సిద్ధాంతం వెలుగులు నాయకులు త్యాగన్ని అలవర్చుకొవాలన్నారు.నాయకులకు వినె లక్షణం వుండాలన్నారు.ఓర్పు,సహనం,నిస్వార్థలను అలవర్చుకొవాలన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా వుండాలన్నారు.మానవత్వాన్ని పెంపొందించుకొని సమాజ మార్పు కొసం అంకిత భావంతో పని చెసె చిత్తశుద్ధి కలిగిన నాయకులుగా ఎదగలన్నారు. సమాచార హక్కు చట్టం పై డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఆయుధం లాంటి దన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొవాలన్నారు.ఉపాధి,భూమి,విద్య తదితర పథకాల అమలు పై సమాచారాన్ని తెలుసుకొవచ్చాన్నారు.ఈ శిక్షణ శిబిరాన్ని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ సమన్వయం చేయగా, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,కామారెడ్డి జిల్లా నాయకులు ప్రభాకర్, బి ప్రభాకర్,మహిళ కార్యకర్త ,నిజాంపేట మండల డిబిఎఫ్ అధ్యక్షులు బ్యాగరి చంద్రం, బ్యాగరి రాజు, నాయకులు యాదుల్, నర్సింలు,రామస్వామి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఆటలు,పాటలు గ్రూపుల వారిగా పలు అంశాల పై చర్చించారు.

# కాలేశ్వరం అవినీతితో కెసిఆర్ జైలుకెళ్లడం ఖాయం

- **గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**
- **వరి వేస్తే "ఉరి" అన్న బిఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి**
- **గ్రామాల్లో తిరగడం కాదు,దమ్మూంటే కేసీఆర్ ఫామ్ హౌజ్ వీడేలా చేయండి**
- **చీపుర్లు కాదు..బిఆర్ఎస్ నేతలను చెప్పులతో కొట్టే రోజులు త్వరలోనే...!**
- **కేవలం మూడు రోజుల్లోనే... రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు**
- **ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కింది**

గజ్వేల్, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాలేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నేతలను చీపుర్లు, చెప్పులతో కొట్టడం ఖాయమని అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ గజ్వేల్ ప్రజలను పట్టించుకోవడంలేదని ఎద్దేవా చేశారు. అయితే ప్రతిపక్ష నేత హోదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న బిఆర్ఎస్ నేతలు, ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ కేవలం రూ లక్ష రుణమాఫీ చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ లక్షల కోట్లు





దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలుస్తుండడాన్ని ప్రజలు గుర్తించాలని చెప్పారు. గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్ల కోసం గ్రూపులు కట్టిన ఈ నేతలు గ్రామాల్లో తిరుగుతుండడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి, కర్ణకార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజక వర్గ అధ్యక్షుడు అజహర్, గడేపల్లి శ్రీను, జంగం రమేష్ గౌడ్, అజ్గర్, లక్ష్మణ్, చెప్పాలా శేఖర్, సురేష్, కొండల్ రెడ్డి, బాబూ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కు తిరుపతిరెడ్డికి ఆహ్వానం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలో బచ్చు రాజు పల్లి గ్రామంలో ఈ నెల 30న జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నరేందర్ నాయక్, విట్టల్ నాయక్,బాల్య నాయక్,గన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రకు తరలిన భాజపా శ్రేణులు



బెజ్జంకి,మేజర్ న్యూస్: కరీంనగర్ లో గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తాయాత్రకు బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో బీజేపీ మండల శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# నూతన తహసీల్దార్ గా చంద్రశేఖర్



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల నూతన తహసీల్దార్ గా పీ.చంద్రశేఖర్ గురువారం తహసీల్ కార్యాలయం యందు బాధ్యతలు చేపట్టారు.గజ్వేల్ డీఏఓగా పనిచేసి బదిలీపై మండల నూతన తహసీల్దార్ గా నియామకమయ్యారు.తహసీల్ కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దారుకు ఘన స్వాగతం పలికారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం కేసీఆర్ చేసిన తప్పా?

**: ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి**

**- బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**

**- ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**- తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్**

**- 2 రోజులలో వరి ధాన్యం కొనకపోతే రాజీవ్ రహదారి దిగ్బంగం చేస్తాం**

గజ్వేల్, మేజర్ న్యూస్ : రైతు ఆత్మహత్యలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా, జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ పై అవినీతి మచ్చ వేస్తూ నోటీసులు పంపించడం సిగ్గుచేటని నిలదీశారు. ఇచ్చిన హామీల అమలు, చేసిన తప్పులు సరిదిద్దుకోవాల్సిన రేవంత్ రెడ్డి అవేమీ పట్టించుకోకుండా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నట్లు





తెలిపారు. అన్నదాతల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం కేసీఆర్ చేసిన తప్పా? రాష్ట్రంలో పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయగా, ప్రభుత్వ యంత్రాంగం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ పరిధిలోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెసిఆర్ పుణ్యమా అని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వేల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి రాగా, ఆ పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రోడ్ల వెంట ధాన్యం పుష్కలంగా కనిపిస్తుండగా, లారీలు, గన్ని బ్యాగులు, కూలీల కొరత పేరిట ప్రభుత్వం రైతులను ఆవేదనకు గురి చేస్తుందని ఆరోపించారు. రైతుల ఆగ్రహానికి గురికాకముందే వడగండ్లు, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను తప్పుదోవ పట్టించడం కాకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రెండు రోజుల్లో ధాన్యం ట్రాక్టర్లతో రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆ పార్టీ నేతలను ప్రజలు చీపుర్లతో నిలదీయాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నిలిపివేయగా, పంట రుణమాఫీని పూర్తిస్థాయిలో వర్తింపజేయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్లు, నాయకులు వంటేరు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, గుంటుకు రాజు, నర్సింగరావు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఐ ఎం.రవీందర్ రెడ్డి కి రాష్ట్రస్థాయిలో ప్రశంసలు

## డిజిపి చేతుల ప్రశంసా పత్రం అందజేత

జిన్నారం మేజర్ న్యూస్:నేర పరిశోధనలో అత్యుత్తమ ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందిని డిజిపి జితేందర్ రివార్డులు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. బొల్లారం మున్సిపల్ సిఐ ఎం.రవీందర్ రెడ్డి రాష్ట్రంలోనే అతి తక్కువ సమయంలో ఓ కేసు చేదించి నిందితుడికి యావత్ జీవిత ఖైదు శిక్ష విధించడంలో ప్రతిభ కనబరచడం పై డిజిపి జితేందర్ చేతులమీదుగా రివార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవడం పై సీఐ ఎం.రవీందర్ రెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రివార్డులో ప్రశంసా పత్రాలు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతాయని రవీందర్ రెడ్డి అన్నారు. సిఐ రవీందర్ రెడ్డి ప్రతిభను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.



# భారీ వర్షాలతో అన్నదాత ఆగమాగం

## - అన్నదాత కష్టం నీటిపాలు





కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా భారీ వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న వరి ధాన్యం రైతులు ఆరు నెలలుగా ఎంతో కష్టపడి పండించిన వరి పంట ఇబ్బందులకు గురవుతుంది పరి ధాన్యం కుప్పలుగా పోసి ఆరబెట్టిన రైతన్నలకు వర్షం ఎప్పుడు పడుతుందో తెలియని తెలియని ఆందోళనలకు గురవుతున్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలంటే తేమ పోయేవరకు వేచి చూడవలసిందే బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన కారణంగా రెండు మూడు రోజులుగా వర్షాలు ప్రభావం చాలా కనబడుతుంది కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే సరికి వర్షం మొదలవుతుంది వరి ధాన్యం రైతులకు ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు కొనుగోలు కేంద్రాల వద్ద చివరి దశలో ఉ న్నటువంటి వరి ధాన్యాన్ని కాపాడుకునే తిక మక లో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని గ్రామాల్లో లారీలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి రైతుల పట్ల అధికారులు తగు చర్యలు తీసుకొని రైతులకు సరైన న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

# వట్టిపల్లి మండల కేంద్రంలో, ఇందిరమ్మ ,నమూనా ఇల్లు, నిర్మాణానికి శంకుస్థాపన.



వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండల కేంద్రంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర, ఇందిరమ్మ నమూనాఇల్లు , నిర్మించుటకు,డి ఈ మల్లేశం, ఏ ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఐదు లక్షల రూపాయల లోపు ఖర్చుతో, తక్కువ సమయంలో, ఇల్లు ఎలా నిర్మించాలో ప్రజలకు తెలపడానికి, ఈ ఇల్లు నమూనా ఉపయోగపడనున్నది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్ కచూర్ రావు ,ఎంపీడీవో అంజయ్య ,ఎక్స్ ఎంపీపీ పత్రి విఠల్, కే పెద్దన్న, మొయినుద్దీన్ పాల్గొన్నారు.

# తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై శనివారం గంగమ్మ బోనాలు

## : మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువుకట్టపై గంగపుత్ర సంఘం అధ్యక్షులు మత్స్య శాఖ డైరెక్టర్ గడపదేవేందర్ మాట్లాడుతూ శనివారం తూప్రాన్ పెద్ద చెరువు కట్టపై గంగమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు మరియు తూప్రాన్ ఆర్డీవోకు ఎస్ఐకి ఆహ్వాన పత్రిక అందజేశారు అనంతరం భక్తులు నాయకులు అందరూ రావాలని ఆయన పేర్కొన్నారు, పార్టీల అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు అలాగే శ్రీ గంగమ్మ తల్లి బోనాలకు పార్టీలకు కులాలకు అతీతంగా వచ్చి విజయవంతం చేయాలని గంగమ్మ తల్లి ఆశీస్సులు ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు ఏర్వ శీను గంగపుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి కోటయ్య యాదగిరి పోచయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి లేఔట్ లో మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శక్తి లై ఔట్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోయింది. దీంతో పెద్ద ఎత్తున తాగునీరు వృధాగా పొయ్యాయి .స్థానికంగా ఇంటి నిర్మాణాల కోసం జెసిబి తో పనులు జరుపుతుండగా మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున తాగునీరు కాలనీలోకి పారింది. వెంటనే అధికారులు పైప్ లైన్ పనులకు మరమ్మతులు నిర్వహించి తాగునీటి వృధాను అడ్డుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.